ప్రజాశక్తి

మంగళవారం 18 ఏప్రిల్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఐదు నెలల్లో ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

పోర్ట్ అధికారి కెప్టెన్ ధర్మ శాస్త్ర

బందరు హార్బర్ పనుల గురించి వివరిస్తున్న పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త్ర, చిత్రంలో పేర్ని కృష్ణమూర్తి, బందరు మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, కవిత తదితరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలోని గిలకలదిండిలో రూ.348 కోట్లతో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ అభివద్ధి పనులు మరో ఐదు నెలల్లో పూర్తవుతాయని బందరు పోర్టు అధికారి కెప్టెన్ ధర్మ శాస్త్ర తెలిపారు. సోమవారం ఆయన గిలకలదిండిలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మచిలీపట్నం పరిసర ప్రాంతాల మత్స్యకారుల చిరకాల స్వప్నం మరికొద్ది నెలల్లో ఆవిష్కతమవుతుందన్నారు. ఈ ప్రాంతంలో 2009 సంవత్సరం నుండి సముద్రపు మొగ పూడిక తీయించాలని డిమాండ్ ఉందన్నారు. ఈ సమస్యపై మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, కేవలం మచిలీపట్నంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 చోట్ల ఫిషింగ్ హార్బర్ల అభివద్ధి, జట్టీల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయన్నారు. దీనిలో భాగంగా మత్స్యకారులకు రూ.348 కోట్లతో మెరుగైన సౌకర్యాలు కల్పినకు రూపకల్పన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు 3.5 మీటర్ల లోతున 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం జరుగుతోందన్నారు. తద్వారా రాబోయే 50 ఏళ్ల వరకు మత్స్యకారుల చేపలవేటకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. సముద్ర మొగకు దక్షిణంవైపు గల కృష్ణా నది సిల్ట్ కారణంగా మొగ పూడికకు కారణం అవుతోందన్నారు. దీని నివారణకు దక్షిణంవైపు 1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా కాల్వ మైనస్ 4 మీటర్ల డ్రెడ్జింగ్ జరుగుతోందని చెప్పారు. మత్స్యకారులు ఫిషింగ్ చేశాక దిగుమతి నిమిత్తం ఒకేసారి 600 బోట్లు నిలబెట్టేందుకు 790 మీటర్ల 'కే' వాల్ సైతం నిర్మిస్తున్నట్లు తెలిపారు. మత్స్య సంపద ఎగుమతి దిగుమతుల కోసం మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం కల్పిస్తామని, ఈ పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

హార్బర్ పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

సముద్ర తీరాన నిర్మిస్తున్న హార్బర్ పనులను వైసిపి యువజన నాయకుడు, ఎంఎల్‌ఎ పేర్ని నాని తనయుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)తోపాటు మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత థామస్ నోబుల్, పోర్టు అధికారి ధర్మ శాస్త్ర, ఎస్ఇ నగేష్, టెక్నికల్ హెడ్ చైతన్య, ముని కుమార్, మాజీ జడ్‌పిటిసి సభ్యులు లంకె వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ తిరుమల శెట్టి వరప్రసాద్, విశ్వనాథపల్లి వీరబాబు తదితరులు పరిశీలించారు. నాలుగు మరపడవల్లో సముద్ర మొగ వరకు వెళ్లి అక్కడ జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులను పరిశీలించారు. స్థానిక మత్స్యకారులు హార్బర్ పూడిక తీత, నిర్మాణ పనుల్లో సహకరించాలని కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ కొద్ది నెలల్లో పూర్తవుతుందన్నారు. భారీ తుపాన్లను సైతం తట్టుకునేలా దీని నిర్మాణం జరుగుతోందన్నారు. వలకట్ల విషయంలో కొద్దిరోజులపాటు త్యాగం చేయాలని వారు స్థానిక మత్స్యకారులకు సూచించారు.



బిబిఎ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సిఐడి నోటీసులపై నిరసన

అసోసియేషన్ హాల్‌లో బిబిఎ అందోళన

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో విధులను బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి - విజయవాడ : బెజవాడ బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు, బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ (ఎస్ఆర్‌పి), హైకోర్టు న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, జాడా శ్రావణ్‌కుమార్‌కు ఎపి సిఐడి పోలీసులు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిబిఎ నేతలు, పలువురు సీనియర్ న్యాయవాదులు హెచ్చరించారు. న్యాయవాదులకు సిఐడి నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాలులో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సిఐడి పోలీసుల వైఖరి నసించాలని, న్యాయవాదులకు ఇచ్చిన 160 సిఆర్‌పిసి నోటీసులను ఉపసంహరించుకోవాలని, ఇది రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యాన్ని హరించడమేనంటూ, డౌన్‌డౌన్ పోలీసుల వైఖరి అంటూ న్యాయవాదులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఐలు, సిఐటియు, ఐద్వా, ఎంబివికె తదితర ప్రజాసంఘాల నేతలు సంపూర్ణ మద్దతు ఇచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వందలాదిమంది న్యాయవాదులు విధులు బహిష్కరించారు. వీరికి (మిగతా 6లో)



విజయవాడ విద్యాధరపురంలోని మినీ స్టేడియంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిములు, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి

ఇఫ్తార్ విందులో సిఎం జగన్

ముస్లిం సోదరులకు ఎంఎల్‌ఎ వెలంపల్లి ధన్యవాదాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మైనారిటీ సోదరులకు, వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా, పశ్చిమ నియోజకవర్గ శ్రేణులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సిఎంను కలిసిన కృష్ణా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం కృష్ణాజిల్లా నూతన కలెక్టర్ పి.రాజాబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు.

అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలి

స్పందనలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ

అర్జీలను స్వీకరించి సంతకం చేసి పంపించడంతో విధి పూరైనట్లు కాదని, ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్న సానుకూల దృక్పథం అధికారులలో ఉన్నప్పుడు స్పందనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నేరవేర్చి లక్ష్యాన్ని సాధించగలుగుతామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ అర్జీదారుల వినతులకు పరిష్కార మార్గాలను సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఆర్జీలపై సంతకం చేసి పై అధికారులకు పంపడంతో విధి పూర్తయినట్లుకాదన్నారు. అర్జీని క్షుణ్ణంగా పరిశీలించండి..సానుకూల దృక్పదంతో ఆలోచించండి.. పరిష్కార మార్గం (మిగతా 6లో)

అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో జెసి సంపత్‌కుమార్, డిఆర్‌ఒ కె.మోహన్‌కుమార్



పిబి సిద్ధార్థ విద్యార్థులకు యువరత్న పురస్కారాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

జయహో భారతీయం, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వైభవంగా జరిగిన ఉగాది మహోత్సవాలలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు యువరత్న పురస్కారాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్ వెల్లడించారు. సోమవారం కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు . ఈ సందర్భగా. మాట్లాడుతూ సాంస్కతిక కళలు, క్రీడాంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది పురస్కారాలు జయహెూ భారతీయం సంస్థ ప్రదానం చేసిందని తెలియజేశారు. సాంస్కృతిక కళల విభాగంలో తమ కళాశాల విద్యార్థులు జాతీయ

యువజనోత్సవాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినందుకు జానపద వాయిద్యం విభాగంలో జి శ్రీలక్ష్మి మణి ప్రియాంక, శాస్త్రీయ గానంలో మల్లాది శివానంద యశస్వి, భరతనాట్యంలో ఉప్పలపాటి కష్ణ స్నేహ, క్రీడాంశాలలో కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన నీలం మణి శ్రావణి, ఈత పోటీలలో ప్రతిభ కనపరిచిన వి శతి శిరీష యువరత్న పురస్కారాలు అందుకున్నట్లు కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు ప్రకటించారు.

నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి కొరకు అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహిస్తున్న సిద్ధార్థ అకాడమీ యాజమాన్యం తోడ్పాటుతో తమ విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను సాధించినట్లు కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ జంపాల కొనియాడారు. ఉగాది పురస్కారాలు పొందిన విద్యార్థులను సాంస్కతిక విభాగం అధ్యాపకులు బి.జయప్రకాష్, వ్యాయామ శాఖ అధ్యాపకుడు ఏ.చినబాబును సిద్ధార్థ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, పాలడుగు లక్ష్మణరావు, కళాశాల కన్వీనర్ సూరెడ్డి వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

మాట్లాడుతున్న కాశీనాథ్

రామలింగేశ్వరనగర్లో ప్రచారభేరి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ నిలదీయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రామలింగేశ్వరనగర్‌లో ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కాశీనాథ్ మాట్లాడుతూ రోజురోజూకూ ప్రజలపై భారాలను మోపుతూ ప్రజలను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు మాత్రం రాయితీలను ఇస్తూ వారిని ధనవంతులను చేస్తున్నారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకూ పెంచుకుంటూ పోతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేసే భారాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, సిపిఎం నాయకులు వి.గురుమూర్తి, రవీంద్ర, ప్రసాద్, కోటి, యల్లారావు, వి.బి.రాజు పాల్గొన్నారు.

రఘునందన్‌కు సత్కారం

ప్రజాశక్తి-తిరువూరు: గుంటూరులో అమరావతి సాహితీ మిత్రులు ఆదివారం నిర్వహించిన సా హిత్య కార్యక్రమంలో తిరువూరు రచ

యితల సంఘం అధ్యక్షులు రేపాక రఘునందన్‌కు ఘన సత్కారం జరిగిం ది. ఈ మాసపు కవిగా ఆహ్వానించి రచయితలు కంచర్ల విజయభాస్కర్, డాక్టర్ రమణ, యశస్వి, రావి రంగారా వు, ప్రమిద పత్రిక సంపాదకుడు బులుసు కామేశ్వరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, తదితరుల ఆధ్వర్యంలో స్వీయ కవితాగానం నిర్వహించారు. తొలుత యుగకర్త కందుకూరి వీరేశలిం గం పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. రఘునందన్ రచించిన ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పైడిమర్రి గుర్తింపు కోసం రఘునందన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఐక్యంగా ఉద్యమిస్తేనే ప్రజాస్వామ్యానికి రక్షణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: పార్లమెంట్‌లో ప్రధాని మోదీని ప్రశ్నిస్తే రాహుల్‌గాంధీపై అసత్యపు వేటును, ప్రజాస్వామ్యంలో ఆయనపై

జరుగుతున్న కక్షసాధింపు ధోరణి విధానాన్ని నిరసిస్తూ అఖిలపక్ష ప్రజాస్వామ్య వాదుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సోమవారం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన సమావేశంలో గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ ఐక్యంగా ఉద్యమిస్తేనే ప్రజాస్వామ్యానికి రక్షణ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీని కేసులో ఇరికించి, పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయటం తగదన్నారు. సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ నేడు ప్రధాని మోడీ విధానాలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించేందుకు చూస్తోందన్నారు. అదానీ, అంబానీలకు వేలు కోట్లు కట్టబెడుతూ దేశ సంపదను కరిగిస్తున్నారని మండిపడ్డారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు రోజు రోజుకూ పెంచుకుంటూ పోతూ పేద, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. బిజెపిని పారద్రోలేందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని శంకర్ పిలుపునిచ్చారు.

మెరుగైన సేవలే లక్ష్యం

యూనియన్ బ్యాంక్ జిఎం నవీన్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్ అన్నారు. బ్యాంకింగ్ పరిశ్రమలో అతి తక్కువ వడ్డీకే రుణపరపతి కల్పిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామంలో నూతన ప్రాంగణంలో సోమవారం బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సహకార భవన్‌లో ఏర్పాటు చేసిన బ్యాంక్ సేవలు ఖాతాదారులు సద్వినియోగ

మాట్లాడుతున్న నవీన్‌కుమార్

పర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం యోగి రజనీకాంతరావు, నున్న బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్. రవికుమార్, సర్పంచ్ కె.సరళ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ పొలారెడ్డి చంద్రారెడ్డి, డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు.

పాతపాడులో ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-విజయవాడరూరల్

విజయవాడ రూరల్ మండలం పాతపాడు పంచాయతీ పరిధిలోని సీతారామపురంలో విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని పాతపాడు సర్పంచ్ దేవగిరి సుజాత ప్రారంభించారు. ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో దాదాపు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు స్వచ్ఛ భారత్, క్లీన్ అండ్ గ్రీన్, మొక్కలు నాటడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. అలాగే ఆరోగ్య శిబిరాలు, అక్షరాస్యత అవగాహన శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. దేశ నిర్మాణంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. "తరగతి గది బోధన విద్యలో జ్ఞానాన్ని ఇస్తోంది, అయితే, సమాజానికి సేవ చేయడం వివిధ విషయాలపై అవగాహన కల్పిస్తోంది" అని ఆమె చెప్పారు. డ్రెయిన్లను పరిశుభ్రంగా ఉంచడంపై అవగాహన లేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. డ్రైనేజీ వ్యవస్థపై అవగాహన కల్పించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు సహకరించాలని ఆమె కోరారు. పాతపాడు పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, పీబీ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పెదపూడి సుభాకర్, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ: గంజాయి అమ్ముతూ యువతను పక్కదోవ పట్టిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న ఇద్దరినీ కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ వివరాలను కృష్ణలంక సిఐ ఎంవి దుర్గారావు సోమవారం విలేకరులకు వివరించారు. గుంటూరు జిల్లా, తాడేపల్లి, ఉండవల్లి సెంటర్ కెఎల్‌రావు నగర్‌లో నివాసముంటున్న వల్లూరు రోజా తన చుట్టుపక్కల ఇళ్లల్లో పాచిపని చేసుకొని తన పాపని చదివించుకుంటూ ఉంటుంది. తన భర్త రవికుమార్ 11 సంవత్సరాల క్రితం హెచ్ఐవి వ్యాధితో మృతి చెందాడన్నారు. ఇటువంటి క్రమంలో వచ్చే డబ్బులు సరిపోకపోవడం వల్ల అడ్డదారిలో అక్రమంగా తొందరుగా ఎలాగయినా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన మరిది అయిన వల్లూరు సుబ్రహ్మణ్యంతో కలిసి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి విశాఖపట్నం, అరకు పరిసర ప్రాంతాల్లో గంజాయి తక్కువ రేటుకు కొనుక్కొని విజయవాడ తీసుకొని వచ్చి వారిద్దరూ ఇక్కడ యువతకు , కాలేజి విద్యార్థులకు గంజాయిని ఎక్కువ రేటుకు అమ్మి యువతను పక్కదారి పట్టిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారని సిఐ అన్నారు. వీరిపై తాపడేపల్లి పోలీస్టేషన్, గుంటూరు పరిసర ప్రాంతాల్లో పలు గంజాయి కేసులు నమోదయ్యాయని అన్నారు. అదే విధంగా వారు గతంలో విజయవాడకు చెందిన సుభాష్‌కుమార్, విశ్వకర్మ, రాజ్‌కుమార్ సింగ్

(జూన్-2022)కు గంజాయి విక్రయించారన్నారు. తాగిన మైకంలో ఉన్న వీరిని కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా, వారు గంజాయి వల్లూరు రోజా, వల్లూరి సుబ్రహ్మణ్యం వద్ద నుంచి కొనుక్కొని వచ్చామని ఆసమయములో చెప్పినట్లు సిఐ తెలిపారు. అప్పటి నుంచి వారి ఆచూకి కోసం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోజా, సుబ్రహ్మణ్యంల కోసం వెతుకుతూ ఉండగా, ఆదివారం తనకు వచ్చిన సమాచారం ఆధారంగా వారు మరలా విశాఖపట్నంనకు వెళ్లడానికి రడీ అవుతున్నారని తెలిసి పోలీసు బృందాలను పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దకు పంపి వారిద్దరిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు సిఐ దుర్గారావు వివరించారు.

నెట్టెం రఘురాంకు పరామర్శ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల అనారోగ్యానికి గురైన ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురాంను సోమవారం జగ్గయ్యపేటలోని ఆయన నివాసంలో తెలుగుదేశం నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు కె. నాగుల్ మీరా ప్రభృతులు నెట్టెంను పరామర్శించారు. రఘురాం త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

టిడిపి ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-నందిగామ: రంజాన్ మాసం సందర్భంగా నందిగామ పట్టణంలోని పెద్ద మజీద్‌లో సోమవారం టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ కరిముల్లా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల రోజులు పాటు ఉపవాస దీక్షలకు ఉపక్రమించి నియమ నిష్ఠలతో ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత అంబులెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో బాలసైదా సేవా సమితి వారి ఆధ్వర్యంలో అగ్రహారం గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ ఖాజా ఏర్పాటు చేసిన జగ్గయ్యపేట లోకల్ ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అత్యవసర సమయంలో ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో డ్రిల్లింగ్ ఖాజా ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వాలతో పాటుగా స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం శు భపరిణామమని తెలిపారు.

వాగులో పడి గేదెల కాపరి మృతి

ప్రజాశక్తి-తిరువూరు

గేదెలు తోలడానికి వెళ్లి ప్రమాదవశా త్తు కాలుజారి వాగులోపడి యువకు డు మతిచెందిన సంఘటన తిరువూరు మండలం, కోకిలంపాడులో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబస భ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రా మానికి చెందిన గద్దల రాంబాబు (34) ఆదివారం గేదెలు తోలుకొని కట్టలేరు వాగు డ్యామ్ వైపు వెళ్లాడు. వాగులోకి దిగిన గేదెలను సాయంత్రం నాలుగు గంటలకుఒడ్డుకు తోలేందుకు వాగులోకి దిగిన రాంబాబు లోతు ఎక్కువగా ఉండటంతో నీళ్లలో మునిగి మతిచెందాడు. మతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం చూపాలి: ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్పందనలో వచ్చిన ఫిర్యాదులకు అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించ డానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటున్నారు. స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి, బాధితులకు అండగా ఉండాలని అధికారులకు సూచించారు.

స్పందనలోని కొన్ని ఫిర్యాదులు

బాపులపాడుకు చెందిన సత్యనారాయణ తన తల్లిదండ్రుల ఆస్తిని సోదరులు అక్రమంగా అనుభవిస్తున్నారని, దొంగ దస్తావేజులు సష్టించి ఆస్తిని కాజేయాలని చూస్తున్నారని, ఇంటికి కూడా రానివ్వకుండా చేస్తున్నారని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు. గూడూరులో నివాసముంటున్న పద్మావతి అనే మహిళ తనకు 11 ఏళ్ళ క్రితం వివాహం అయిందని, వివాహ జీవితంలో ఇద్దరు మగసంతానం కలగగా, భర్త రెండు సంవత్సరాల కాలంగా వేరే మహిళతో అక్రమ సంబంధం ఏర్పరచుకొని చిత్రహింసలకు పాల్పడుతు న్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు చేసింది. బాపులపాడుకు చెందిన వివాహిత సౌజన్య తనకు 4 ఏళ్ళ క్రితం వివాహం జరిగింది. అత్త మామలు మొదట్లో బాగానే చూసుకున్నా ఇప్పుడు ఆస్తికోసం తన భర్తను తనను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేసింది. తమ ప్రమేయం లేకుండా ఆస్తులను అమ్మకానికి పెడుతిన్నారని న్యాయం చేయమని కోరింది. తోట్లవల్లూరుకు చెందిన వద్ధుడు శివయ్య భార్య ఇటీవల మరణించింది. ఇద్దరు కుమారులకు ఉన్న ఆస్తిని రాయాలని ఇబ్బంది పెడుతూ, ఇంటి నుండి బయటికి పంపించేశారని న్యాయం చేయమని ఫిర్యాదు చేశాడు.

ఫిర్యాదిదారుల సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

రాధాకష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

సర్వేపల్లి రాధాకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ క్షేత్రంలో నిర్వహించారు రాధాకష్ణన్ చిత్రపటానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వ రరావు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, వచ్చు రఘునాథ్, కోనపరెడ్డి చంద్రశేఖం పాల్గొన్నారు

కళ్యాణి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి...గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : ఇటీవల అరెస్టుకు గురైన రాష్ట్ర టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి కుటుంబసభ్యులను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య బాపులపాడులో సోమవారం కలిసి దైర్యం చెప్పారు. తరువాత రెండు రోజుల క్రితం మరణించిన, దయాల రాజేశ్వరరావు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్య నారాయణ ప్రసాద్, మూల్పూరిసురేంద్ర, రాష్ట్ర టిడిపి బిసిసెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి చెన్నుబోయినశివయ్య, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొండేటి కొండలు, పాల్గొన్నారు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న విలేకరుల ఇంటి స్థలాల సమస్యలకు పరిష్కారం చూపాలని నూతనంగా పదవి చేపట్టిన జిల్లా కలెక్టర్ రాజాబాబును మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అడ్వకేట్ లంకిశెట్టి బాలాజి కోరారు. సోమవారం మచిలీపట్టణంలో లంక శెట్టి మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేద న్నారు. మచిలీపట్నంలో ప్రెస్ క్లబ్‌కి స్థలం కేటాయించి బిల్డింగ్ నిర్మాణం జరపాలని కోరారు.

రైతులకు ఇచ్చిన మాట నిలుపుకున్న వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎమ్మెల్యే వంశీ తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ద్వారా రైతుల పక్షపాతిగా నిలిచారని బాపులపాడు మండలం కొత్తపల్లి, కొయ్యూరు, బిళ్ళనపల్లి, మడి చర్ల గ్రామాలకు చెందిన రైతులు కొనియాడారు. సోమవారం గన్నవరం లోని పార్టీ కార్యాలయంలో రైతులు మీడియాతో మాట్లా డుతూ.. గన్నవరం నియోజకవర్గానికి చివరిగా ఉన్న ఆ నాలుగు గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేయడానికి వీలులేకుండా ప్రభుత్వం డ్రాట్ ఏరియాగా ప్రకటించి ఒదనీ, ఐదు దశాబ్దాలుగా ఈ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను అడిగితే డ్రాట్ ఏరియా గా ప్రకటించడం వల్ల బోర్లు వేయడానికి అవకాశం లేదని, ఒకవేళ వేసిన విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడదని చెప్పారు. వ్యవసాయ పొలాల్లో బోర్లు వేసుకుని పంటలు పండించుకునే అవకాశం ఉన్న ప్రభుత్వం నిర్ణయం వల్ల అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ దష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ బోర్లు వేస్తేనే తాము బతక కలుగుతామని చెప్పారు. దీనిపై స్పందించిన వంశీ... ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి సమస్య తీసుకువెళ్లారు. ఆయన సను కూలంగా స్పందించి రైతుల సమస్యలు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చెబుతూ.. ప్రభుత్వ రికార్డుల నుంచి డ్రాట్ అనే పదాన్ని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో ఆ నాలుగు గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో 260 మంది రైతులు వ్యవసాయ బోర్లు నిర్మించుకుని విద్యుత్ కనెక్షన్లు పొందారు. వ్యవసాయ బోర్ల నీటిని వాణిజ్య, కూరగాయ, పామాయిల్, మామిడి తోటలను సాగులోకి తెచ్చారు. రైతుల బాధలను కష్టాలను వాటిని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి, శాఖ ఉన్నతాధికారుల దష్టికి తీసుకు వెళ్లడం ద్వారా సమస్య పరిష్కారానికి కషి చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే వంశీకి ఆయా గ్రామాల్లోని రైతులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి , విద్యుత్ శాఖ సి.ఎం.డి, ఏ.డిలకు మండల వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు ఆవిర్నేని శేషగిరిరావు, నక్కా గాంధి, కొల్లి చిట్టిబాబు, చెరుకూరి శ్రీనివాసరావు, మడిచర్ల, కొయ్యూరు, బిళ్ళనపల్లి, కొత్తపల్లి గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సి లు, ఆయా గ్రామాల గ్రామ పెద్దలు కతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం(జంక్షన్) : బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ వై నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహ కాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పట్టుదలతో చదివి రాణించాలని సూచించారు. బాపులపాడు జడ్పిటిసి సభ్యురాలు కొమరవెల్లి గంగాభవాని మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రతి ఒక్క వ్యక్తి మరియు విద్యార్థుల అభివద్ధి సాధ్యమని తెలియజేశారు. అనంతరం బాపుల పాడు ఎంఈఓ సక్సేన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతో పాటు ఉపాధ్యాయుల పట్ల, పెద్దలు పట్ల వినయ విధేయతలతో నడుచుకోవడం ముఖ్యమని సూచించారు. పాఠశాల అభివద్ధి కమిటీ సభ్యులు ఆళ్ల నరసింహారావు, ఆళ్ల గోపాలకష్ణారావు, కసుకుర్తి శ్రీనివాసరావు విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాల హెచ్‌ఎం, జి .రాణి ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

విధుల బహిష్కరణ

అవనిగడ్డలో...

మొవ్వలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర సిఐడి పోలీసులు న్యాయ వాదులు సుంకర రాజేంద్రప్రసాద్ జడ శ్రవణ్ కుమార్ బెజవాడ బార్ అసోసియేషన్ నాయ కులు గొట్టిపాటి రామకష్ణ ప్రసాద్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ అవనిగడ్డ బార్ అసోసియే ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనక రఘురాం ప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు హాలు ఎదుట బైఠాయించి సిఐడి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే నోటీసులు ఉపసం హరించుకోవాలని రాజ్యాంగ విలువలను భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని న్యాయవాదుల హక్కులను పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిమ్మన సుబ్బారావు, న్యాయవాదులు యార్లగడ్డ పూర్ణ, మల్లికార్జున ప్రసాద్, కామెర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి - మొవ్వ :** న్యాయవాదులు యస్. రాజేంద్రప్రసాద్ .జి .రామకష్ణ ప్రసాద్ , జి శ్రావణకుమార్ లకు సిఐడి వారు అకారణంగా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచినందుకు నిరసనగా, వారికి సంఘీభావంగా బార్ అసోసియేషన్ ,మొవ్వ వారి అధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించినట్లు ,బార్ అసోసియేషన్ ,మొవ్వ అధ్యక్షులు కొడాలి మురళి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మొవ్వ : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన విషాద ఘటన సోమవారం జరిగింది. ఘటనపై కూచిపూడి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఉదయం 5 గంటల 30 నిముషాల సమయం లో పమిడిముక్కల మండలం, మేడూరు గ్రామానికి చెందిన పొలిటిగడ్డ రాజేష్ వత్తిరీత్యా పండ్ల వ్యాపారి. మచిలీపట్నం నుండి పండ్లు కొనుక్కు వద్దామని తన స్నేహితుడితో కలిసి తన మోటార్ సైకిల్ పై మచిలీపట్నం బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యలో నిడుమోలు చెక్పోస్ట్ వద్దకు వచ్చేసరికి మచిలీపట్నం నుండి విజయవాడ వెళు తున్న బస్సు అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి గుద్దడం వలన ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రాజేష్ తలకు బలమైన రక్త గాయాలు అవ్వడం వలన అక్కడికక్కడే మతి చెందాడు, బండి వెనక కూర్చున్న తన స్నేహితుడు పోతురాజుకు గాయాల య్యాయి. అతనిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సదరు యాక్సిడెంట్‌పై మతుని తండ్రి పిర్యాదు మేరకు కూచిపూడి ఎస్సై డి.సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సందీప్ ఘటనా స్దలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వృద్ధుడు అరెస్టు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మతిస్థితితం లేని యువతిని గర్భవతిని చేసిన వృద్ధుడిపై గుడ్లవల్లేరు పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని శేరి కల్వపూడి గ్రామానికి చెందిన మానసిక పరిపక్వత లేని యువతిని అదే గ్రామానికి చెందిన 65 ఏళ్ల వద్దుడు మాయమాటలు చెప్పి లోబరచుకుని గర్భవతిని చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తను గర్భం దాల్చి 6 నెలలు కావస్తు ఉండటంతో ఆమె భయపడి తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు పోలీసులకు పిర్యాదు చేశారు. ం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి ఏసేబు తెలిపారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా అందిస్తున్నట్లు పమిడిముక్కల మండల కో ఆప్షన్స్ సభ్యులు మీర్జ దినాయట్ ఆలీ అన్నారు. సోమ వారం మండలంలోని అల్లినాయకపాలెంలో ముస్లిం సోదరులకు వైయస్సార్ పార్టీ నాయకులు చేతుల మీదుగా సయ్యద్ జైనబ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రంజాన్ తోపా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ నాయకులు ఎలమంచిలి గణేష్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, అగ్నిపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, సొంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక చేయూత

సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 34వ డివిజన్లో ఆటో నడుపుకునే చంద్రంకు పొట్ట క్యాన్సర్‌గా కాగా ఆపరేషన్ నిమిత్తం వంతు సాయంగా 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించామని జనసేన నాయకులు బండి రామకష్ణ తెలిపారు. మానవతావాదులు స్వచ్ఛంద సంస్థలు చంద్రం కుటుంబాన్ని ఆదుకోవాలని రామకష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, మహమ్మద్ బాషి పాల్గొన్నారు.

బిజెపి విధానాలతో ప్రజలపై భారాలు

ప్రచారభేరిలో సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని సిపిఎం, సిపిఐ నేతలు పేర్కొన్నారు. దేశాన్ని రక్షించుకోవాలంటే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమంలో రాణిగారితోటలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు సిపిఎం, సిపిఐ చేస్తున్న ప్రచారభేరి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. అన్ని రకాలుగా దేశాన్ని సర్వనాశనం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి, టిడిపి, జనసేన నోరు విప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి ఇలాగే వత్తాసు పలుకుతూ జత కడితే రానున్న కాలంలో ఇరుపార్టీలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీల మీద మోడీ పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నాడని దుయ్యబట్టారు. పేద, మధ్యతరగతి ప్రజలపై వివిధ పన్నుల భారాలు మోపుతూ జీవించడమే కష్టంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శివర్గ సభ్యులు పి కృష్ణ, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, తమ్మిన చంద్రశేఖర్, సంగుల పేరయ్య, గురుమూర్తి, వై కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేద ప్రజలపై అధిక భారాలు పడుతున్నాయని, దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం జిల్లా

రాణిగారితోటలో మాట్లాడుతున్న బాబూరావు

కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రచారభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.రమేష్ బాబు, నాయకులు సిహెచ్ సుధాకర్, వి.వెంకటరెడ్డి, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **విసన్నపేట:** చంద్రుపట్ల గ్రామంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని దేశాన్ని కాపాడాలని నినాదంతో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, గద్దల రామకృష్ణ, వెంకటస్వామి పాల్గొన్నారు. **ప్రజాశక్తి -నందిగామ:** నందిగామ 18వ వార్డు డివిఆర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రచారభేరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, సిపిఎం, సిపిఐ నాయకులు కట్టా చామంతి, సయ్యద్ ఖాసిం, గోపినాయక్, కర్రి వెంకటేశ్వరావు, నాగరాజు, చల్లా రాములు, పుల్లయ్య, రోశయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగ్గయ్యపేట పట్టణ మండల కార్యదర్శి సోమోజు నాగమణి, జిల్లా కమిటీ సభ్యుడు చనుమొలు సైదులు, కోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** గంపలగూడెం ప్రధాన

మైలవరంలో...

నందిగామలో...

జగ్గయ్యపేటలో...

రహదారిపై ప్రచారభేరి నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేవారు. ఈ కార్యక్రమంలో నాయకులు గువ్వల సీతారామరెడ్డి, గుంటుపల్లి భద్రం, మల్లవరపు కుటుంబరావు, జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి, నాగుల్ మీరా, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఉన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

దేవినేని నెహ్రూ వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ పడవల రేవు సెంటర్‌లో మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) 6వ వర్ధంతి సోమవారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి వైసిపి తూర్పునియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 300 మంది పేద ప్రజలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కడియాల బుచ్చిబాబు, డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ డిసిపిగా అజిత బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా లా అండ్ ఆర్డర్ డిసిపిగా (రూరల్) అనంతపురం, ఎపిఎస్‌పి 14వ బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అజిత వేజెండ్ల సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో జరిగిన ఎస్పీల బదిలీల్లో భాగంగా అజిత వేజెండ్ల ఎన్‌టిఆర్ రూరల్ జిల్లా డిసిపిగా బదిలీ అయ్యారు. పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్‌టిఆర్ పోలీసు కమిషనర్ కాంతి రాణాటాటాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

49వ డివిజన్లో జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్

వైసిపి పాలనలో పేదల బతుకులు దుర్భరంగా మారాయని జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ విమర్శించారు. ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 49వ డివిజన్ అధ్యక్షులు అడ్డూరి తమ్మారావు, సమన్వయకర్త కత్తి రామయ్య ఆధ్వర్యంలో కటికల వారి వీధి వద్ద నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. మహేష్ మాట్లాడుతూ వైసిపి పరిపాలనలో తమ జీవితాలు మారిపోయాయని ఒక్కరు కూడా చెప్పలేదన్నారు. మానసిక వికలాంగురాలికి 17 సంవత్సరాల నుండి పెన్షన్ వస్తుంటే వారికి కూడా పెన్షన్ రద్దు చేసిన దుర్మార్గపు ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షుడు కమల సోమనాథం, గర్రె మురళి, ఆకుల రవిశంకర్, కొరగంజి వెంకటరమణ, సిగానంశెట్టి రాము, మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష, తమ్మిన లీలా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

ప్రజాశక్తి-వన్‌టౌన్

దళితుల పట్ల నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరించిన ఒక పత్రిక వైఖరిని నిరసిస్తూ సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు విశ్రం డానియేలు, పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు యర్రా రామారావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షుడు ఆర్.మాధవ మాట్లాడుతూ దళితులను అగ్రస్థానంలో కూర్చోబెట్టి, అన్నివిధాల వారికి గౌరవాన్ని కల్పిస్తూ, అనేక రకాల పథకాలను వారికందించి, విద్యా, వ్యాపారాలలో వారికి పెట్టుబడులు కల్పించి, సమాజంలో వారికి ఉన్నత స్థితి కలగడానికి పాటుపడింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ గాలీబ్ షాహిద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితులకు అన్ని విధాల గౌరవాన్ని కల్పిస్తే ఈ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దళితులను వేధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుప్రసాద్, తమ్మిన శేఖర్, కొప్పులి నాగబాబు, బ్రహ్మారెడ్డి, యువరాజ్, కరీం, అప్పన్న, వేల్పుల నరసింహ, యశ్వంత్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో విప్లవం : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నడూ చేయని సంక్షేమ పథకాలతో విప్లవం సష్టిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమల వెల్లువ కొనసాగుతుందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణం 7వ సచివాలయ పరిధిలోని కొత్త బంగారుపేట నందు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ముఖ్య నాయకులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ప్రజల అండ ఉన్నంతకాలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఓడించడం ఎవరితరం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, అనుబంధ విభాగాల అధ్యక్షులు మూసిని రాజ్యలక్ష్మి,ఆ వాల భవాని ప్రసాద్, షేక్ మొహిద్దిన్, చారుగుండ్ల కొండ, సచివాలయా కన్వీనర్ జాన్ భాషా, సంగిసేటి శ్రీరంగమ్మ, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోలి రామేశ్వరి శ్రీను పాల్గొన్నారు.

శక్తివంతంగా మారుతి సుజుకి మినీట్రక్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మారుతి సుజుకి ఇండియా అభివృద్ధి చేయబడిన లైట్ కమర్షియల్ వెహికల్ సూపర్ క్యారీని ప్రారంభించినట్లు మారుతి సుజుకి మార్కెటింగ్ అండ్ సేల్స్ హెడ్ శశాంక్ శ్రీ వాత్సవ ఒక ప్రకటనలో తెలిపారు. మారుతి సుజుకి ఆధునిక 1.2లీటర్ల కే-సిరీస్ డ్యూయల్ జెట్, డ్యూయల్ వీవీటి ఇంజన్‌తో రూపొందించినట్లు తెలిపారు. మారుతి సుజుకి సూపర్ క్యారీ మినిట్రక్‌ను 4 సిలిండర్ ఇంజన్‌తో పెట్రోల్ వేరియంట్‌లో అందిస్తున్నామని తెలిపారు. ఎత్తయిన ప్రదేశాలకు కూడా అనుకూలంగా ఉండే విధంగా ఫైవ్ స్పీడ్ మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌కు కొత్త ఇంజన్‌ను జోడించినట్లు తెలిపారు.

37వ డివిజన్లో అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటిన్లను జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 124వ రోజు 37వ డివిజన్ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గణపా రాము, చీపుల్ల వెంకటేశ్వరరావు, కర్రీ కిరణ్ కుమార్, అల్లాడి మురళి, దవులూరి బాబురావు, పట్టణాల రమణ, పాయల రాజు, దుర్గారావు, ముద్దాన నారాయణరావు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-మైలవరం: విజయవాడ హైకోర్టు న్యాయవాదులైన సుంకర రాజేంద్రప్రసాద్, గొట్టిపాటి రామకృష్ణ, జడ శ్రావణకుమార్‌లకు సిఐడి పోలీసులు 160 సిఆర్‌పిసి కింద నోటీసుల జారీ చేయటాన్ని నిరసిస్తూ మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల స్వేచ్ఛను సిఐడి హరిస్తుందన్నారు. సిఐడి పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రాథమిక హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పివి శేషగిరిరావు, మైలవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి బి వెంకటరావు, న్యాయవాదులు పి.రామకృష్ణ, ఎడి ప్రసాద్, జై శ్రీనివాసరావు, రావు రమేష్‌బాబు, రవికుమార్, దినేష్, తనూజ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. సిఐడి పోలీసుల కక్షపూరిత చట్ట వ్యతిరేక చర్యలను ఖండించాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొందలపాటి రామకష్ణ , కె.జీవరత్నం, బార్ అసోసియేషన్ సెక్రెటరీ పీ ప్రకాష్ , వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలిపాటి భాస్కర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ షేక్ ఆజాద్, న్యాయవాదులు రామచంద్రారెడ్డి, వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.


నందిగామలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై.నరసింహారావు

తోట్లవల్లూరులో మాట్లాడుతున్న వై.నరసింహారావు

గుడ్లవల్లేరు మండలంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కనీస సదుపాయాలు కల్పించడంలేదని, కనీసం మంచినీరు కూడా అందుబాటులో ఉంచడంలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వై.నరసింహరావు అన్నారు. సోమవారం తోట్లవల్లూరు మండలంలోని గరికపర్రు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముఖాముఖి కలుసుకొని లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చుతున్నాయన్నారు. ఉపాధి హామీని పరిరక్షించుకునేందుకు వ్యవసాయ కార్మిక సంఘం తరఫున నిరంతరం పోరాటం జరుపుతామని ఆయన తెలిపారు. పని ప్రదేశంలో ఒకపక్క భానుడి భగభగలకు 45 డిగ్రీల వరకు ఎండ వేడిమి విపరీతంగా ఉంటుందని, ఎండలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వాలు కనీసం మంచినీరు సైతం ఏర్పాటు చేయడంలో విఫలమైందని, పని ప్రదేశంలో మంచినీరు తప్పక ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. అలాగే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఇవ్వాలని, జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని, దినసరి వేతనం కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సేలం ప్రకాష్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్ర, సిఐటియు జిల్లా నాయకులు తాడంకి నరేష్, బండపల్లి రాజేష్, గంగాధర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కంభం కొండల బాబు,గుడిసె వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, జుజ్జువరపు యోసేపు తదితర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగిన సైకిల్ యాత్ర

ప్రజాశక్తి,-గుడ్లవల్లేరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర సోమవారం గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు నుంచి మూడోరోజు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కూలీలు దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఐక్యంగా పోరాడాలని చెప్పారు. ఆ తర్వాత వేమవరం గుడ్లవల్లేరు అంగలూరు తదితర గ్రామాల్లో సైకిల్ యాత్ర విస్తారంగా పర్యటించింది. ఉపాధి కూలీ 600 రూపాయలు పెంచాలని ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని, గతంలో ఇచ్చిన ఉపాధి కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయింపు చేయాలని, మిగులు భూములు వ్యవసాయ కార్మికులకు పంపిణీ చేయాలని, జగనన్న కాలనీలలో ఇళ్లకు ఆరు లక్షల నిధులు కేటాయించి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాజేటి శివ శ్రీనివాసరావు, బీ.వీ శ్రీనివాస్, కౌలు రైతులు సంఘం నాయకుడు బాజీ బాబు, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు ప్రభుదాసు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు సిహెచ్ జయరావు, సిఐటియు నాయకులు పిడుగు దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

మాదకద్రవ్యాలను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గంజాయి, మత్తుపదార్ధాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి ఆయా శాఖలు సమన్వయంతో కషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ చాంబర్లో నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.జిల్లాలో మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులుగా కాకుండా తల్లిదండ్రుల స్థానంలో ఉండి ఆలోచించాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేయాలన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు వద్ద అవగాహనా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిణిని ఆదేశించారు. విద్యార్థులకు ఏఏ రోజుల్లో ఎలాంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదీ నివేదికను తయారుచేసి సమర్పించాలన్నారు. మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను గుర్తించేందుకు తెలివిగా వ్యవహరించాలని, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్తూ గట్టి నిఘా ఉంచి విక్రయాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని, మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణా వంటి వాటికి పాల్పడితే వారిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైక్కోటోపిక్ సబ్స్టెన్స్ యాక్ట్, 1985 ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, బందరు, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఐ.కిషోర్, విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారిణి తాహేరా సుల్తానా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డా. జి. గీతాబాయి, జిల్లా అటవీశాఖాధికారి కె.రాజేశేఖరరావు, డ్రగ్స్ నియంత్రణాధికారిణి ఎం. అరుణ పాల్గొన్నారు.

పాఠశాలకు వంటసామాగ్రి అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : దానాలన్నిటిలోకి విద్యాదానం గొప్పదని పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ అన్నారు. సోమవారం మండలంలోని కపిలేశ్వరపురం ఉన్నత పాఠశాలకు 22 వేల రూపాయలతో కొత్త వంట సామాగ్రిని కూచిభట్ల కిరణ్ స్నేహ హస్త ఫౌండేషన్ వారు అందజేశారు. రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, కపిలేశ్వరం గ్రామ సర్పంచ్ బ్యూలా నాగమణి, ఎంపీటీసీ సభ్యులు కంచర్ల అంక కుమారి, మరీదు రాజ్యలక్ష్మి, వైయస్సార్ పార్టీ నాయకులు దారపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ-కోడూరు ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఘంటసాల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్ ఆధ్వర్యంలో జనసైనికులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అవనిగడ్డ విచ్చేసిన సందర్భంగా రోడ్డు నిర్మాణానికి 35 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారని, అది కూడా ఆరు నెలలు కావస్తుండగా ఎప్పటికీ నిధులు మంజూరు కాకపోవడం చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కమిటీ కార్యదర్శి లంకె యుగంధర్, ఎండకుదురు ఎంపీటీసీ సిద్ధినేని కుమార్ రాజా, పూషడం గ్రామ సర్పంచ్ అంకం మారుతీ రావు, యార్లగడ్డ శ్రీకాంత్, పోతన ఆంజనేయులు పాల్గొన్నారు

వేణుగోపాలస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2.07 లక్షలు

ప్రజాశక్తి-కోడూరు : తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ వైష్ణవ ఆలయాలలో ఒకటైన హంసలదీవి వేణుగోపాల స్వామి వారి ఆలయ హుండీ సోమవారం మచిలీపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో లెక్కించారు. మూడు నెలలకుగాను రూ.2,07,640 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సిహెచ్ సుధాకర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ బిక్షాలు, ఆలయ గుమస్తా ఏడుకొండలు, ప్రసాద్,గిరి, మారుతీ కాలేజ్ విద్యార్థులు పాల్గున్నారు.

ఉల్లిపాలెంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-కోడూరు : ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం ఉల్లిపాలెం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జెడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెర్రి పావని, జిల్లా రైతు విభాగ కార్యదర్శి కొండవీటి వెంకటనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కటకం కుటుంబరావు, కొండవీటి వెంకట నారాయణరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుడివాడ : సచివాలయ ఉద్యోగులకు 11వ పిఆర్సి అమలు చేయాలని, ప్రమోషన్లు అందించాలని, పని ఒత్తిడిని తగ్గించాలని వంటి డిమాండ్ల పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవోస్ హోంలో రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీ, ఆధార్ ఎంప్లాయిస్ యూనియన్ సమీక్షా సమావేశం కార్యదర్శి గోవాడ సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎఎన్ఎం హెల్త్ సెక్రటరీల యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లీలావతితో పాటు పాల్గొని పలు సమస్యలపై చర్చించారు. ఎఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీలు, పాల్గొన్నారు.

'ఎన్టిఆర్, దాసరి' అనుబంధానికి

తారకరామా మందిరం ప్రతీక

- రూ.60 లక్షలతో ఆముదాలపల్లిలో తారకరామా మందిరం
- దాసరి ట్రస్ట్ శ్రీకారం

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సినీ పరిశ్రమ రారాజు డాక్టర్ నందమూరి తారక రామారావు అన్నా, ఆయన కుటుంబమన్నా తరగని ప్రేమను, ఎవరెస్ట్ శిఖరమత ఆప్యాయతను కలిగి ఉన్నారు దాసరి సోదరులు. ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి వారి స్వగ్రామం. అయితే దాసరి జై రమేష్ ఉన్నత చదువులు చదువుకొని ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ల తయారీ వ్యాపార రంగంలోకి వెళ్లిన తర్వాత ఆర్థికంగా స్థిరపడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన స్థాపించిన విజయ ఎలక్ట్రికల్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే తెలుగుదేశం పార్టీ తరపున జై రమేష్ సోదరుడు బాలవర్ధనరావు రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత రెండుసార్లు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు.దాసరి సోదరులకు ఎన్టీఆర్ కుటుంబంతో 50 ఏళ్ల అనుబంధం ఉంది. నిజం చెప్పాలంటే ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల్లో ఒకరుగా జై రమేష్ మెలిగే వారు. రామారావు కూడా జై రమేష్ ను ఒక కొడుకుగా భావించేవారు. అంతటి అనుబంధం వారి మధ్య పెన వేసుకుంది. అందుకే దాసరి జై రమేష్ అభ్యర్థన మేరకు 1994లో గన్నవరం టిడిపి టికెట్ ను ఆయన సోదరుడు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావుకు కేటాయించారు. పశు వైద్య వత్తిని త్యాగం చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ దాసరి అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందించారు. దాసరి ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను గన్నవరం ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అయితే 2014లో తెలుగుదేశం పార్టీలో జరిగిన రాజకీయ పరిణామాల్లో దాసరి పార్టీ కి దూరం కావలసి వచ్చింది. అప్పటినుండి ఇప్పటిదాకా గన్నవరం మాజీ ఎమ్మెల్యేగా ప్రజల్లో ఉండిపోయారు. కాగా ఎన్టీఆర్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని వారు వదులుకోలేదు. అందుకే దాసరి ట్రస్ట్ ద్వారా 60 లక్షల రూపాయలు ఖర్చుతో తమ స్వగ్రామమైన ఆముదాలపల్లి ఏరియాలో మెయిన్ రోడ్డు పక్కన నాలుగు రోడ్ల కోడలి వద్ద ప్రజలందరూ కనిపించే విధంగా"" తారకరామా మందిరం" ఏర్పాటు చేస్తున్నారు. తారక రామారావు, ఆయన సతీమణి బసవతారకం కాంస్య విగ్రహాలను పెట్టారు. ఐదు సెంట్ల స్థలంలో మందిర నిర్మాణం పూర్తి చేస్తున్నారు.ఎన్టీఆర్ కుటుంబం ఎడల దాసరి సోదరులకు ఉన్న అభిమానాన్ని ఈ కార్యక్రమం ద్వారా శాశ్వతం చేసుకుంటున్నారు. తమ కుటుంబానికి చెందిన ఐదు సెంట్ల స్థలంలో తరకరమా మందిరం ఏర్పాటు చేయాలని సంకల్పించి 2006 లో నందమూరి కళ్యాణ్ రామ్ చేతులమీదుగా శంకుస్థాపన చేయించారు. అప్పటినుండి క్రమక్రమంగా ఒక్కొక్కటిగా పనులు చేసుకుంటూ మందిర నిర్మాణం పూర్తి చేయించారు. బాలవర్ధనరావు దగ్గర ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు. కష్ణాజిల్లాలో ఎవ్వరు చేయని విధంగా ఎన్టీఆర్ దంపతుల కాంస్య విగ్రహాలను నాలుగు రోడ్ల కూడలిలో ప్రతిష్టించి అభిమానులు వచ్చి సందర్శించి వెళ్లే విధంగా మందిరం కడుతున్నారు. త్వరలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులంతా వచ్చి ఈ విగ్రహాలను ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని దాసరి వెంకట బాలవర్ధనరావు తెలిపారు. ఇది గన్నవరం నియోజకవర్గంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని పెద్దలు భావిస్తున్నారు.

ఎపి జెఎసి అమరావతి ఉద్యమానికి

కార్మిక సంఘాల మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిజెఎసి అమరావతి ఉద్యమానికి కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయని చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 18, 25, 29 తేదీల్లో ఉద్యోగుల సమస్యలపై జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాలకు మద్దతివ్వాలని ఎఐటియుసి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను కోరినట్లు తెలిపారు. మంగళవారం విజయవాడ అలంకార్ ధర్నా చౌక్‌లో సిపిఎస్ ఉద్యోగులతో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు బొప్పరాజు, వైఎస్‌రావు, డి.ఈశ్వర్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

అర్జీలను స్వీకరిస్తున్న అధికారులు

అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలి

లభిస్తుంది. అప్పుడే స్పందన లక్ష్యం నేరవేరుతుందన్నారు. పెట్టుకున్న నమ్మకాన్ని నేరవేర్చాలనే లక్ష్యంతో స్పందన ఆర్జీలను స్వీకరించడంలో నూతన వరవడిని తీసుకురావడం జరిగిందన్నారు. శాఖల వారిగా ప్రత్యేక టెబుల్స్ ఏర్పాటు చేసి ఆర్జీదారుడు నేరుగా సంబంధిత శాఖ అధికారులను కలుసుకునే వీలు కల్పించామన్నారు. అర్జీదారుడు నుండి స్వీకరించిన ఆర్జీని పరిష్కరించే దిశలో ఆలోచిస్తారన్నదే తన ఉద్దేశమన్నారు. అయితే ఆర్జీదారుడు నుండి స్వీకరించిన ఆర్జీపై సంతకం చేసి సంబందిత అధికారులకు స్వరించడంతో తమ విధి పూర్తి అయిన్నట్లు అధికారులు భావించరాదన్నారు. సుదూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసాలతో స్పందనలో సమస్య పరిష్కరం అవుతుందన్న ఆశతో వచ్చే ఆర్జీదారుడు సంతృప్తి చేందేలా ఒర్పుతో సమస్యను విని పరిష్కరించే మార్గంపై వివరించాలన్నారు. ఆర్జీలు ఏ స్థాయిలోను తిరిగి నమోదు కాకుడదన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు, 1902 కాల్ సెంటర్, స్పందన మొబైల్ యాప్, వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదయ్యే అర్జీల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో108 అర్జీల నమోదు అయ్యాయి వీటిలో అత్యధికంగా రెవెన్యూ 39, పోలీస్ 14, యంఏయుడి 9, పంచాయతీరాజ్ 11, గృహ నిర్మాణ శాఖ 4, పౌర సరఫరాలు 5, ఉపాధి కల్పన 2, హెల్త్ 2, విద్య 3, గ్రామ వార్డు సచివాలయం 2, వివిధ శాఖలకు చెందిన 17 ఆర్జీలు నమోదు అయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడి కె.శ్రీనివాస్, డిఎస్‌వో పి కోమలి పద్మ, డ్వామ పిడి జె. సునీత, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా సర్వే అధికారి కె. సూర్యారావు, డిసివో సిహెచ్ శైలజ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్ నాగమణమ్మ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిఐడి నోటీసులపై నిరసన

మద్దతుగా కృష్ణాజిల్లా మచిలీపట్నం, గుడివాడ, అవరావతిలోని హైకోర్టు, ప్రకాశం, పశ్చిమగోదావరి తదితర జిల్లాల్లోని న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిబిఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెబి సుందర్, జె శ్రీధర్‌తోపాటు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన రీతిలో పోలీసులు న్యాయవాదులకు నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇటువంటి చర్యను ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులు, న్యాయవాదులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఇది న్యాయవాదుల హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. ఈ నోటీసులపై రాష్ట్ర గవర్నర్‌ను కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిబిఎ ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ ఎన్.జ్యోతి, ఇతర అసోసియేషన్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, సీనియర్ న్యాయవాది చేకూరి శ్రీపతిరావు, కె.సత్యనారాయణ, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, ఎపి తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ కార్యదర్శి డివి.రాజు, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, సిఐటియు నాయకులు శ్రీనివాసరావు, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

భూముల సారవంతంపై అవగాహన అవసరం

కరపత్రం ఆవిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ

రుతుపవనాలకు ముందుగానే సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించి భూములను సారవంతం చేసుకునేందుకు రైతులలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు సంబంధిత అధికారులకు సూచించారు. రైతు సాధికార సంస్థ ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపిసిఎన్ఎఫ్) ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయంపై రూపొందించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అవసరాలకు మించి రసాయనిక ఎరువులు వినియోగించడంతో భూములలో సారం దెబ్బతిని చౌడు భూములుగా మారుతున్నాయన్నారు. సారవంతమైన భూములలో మాత్రమే రైతులకు ఆశించిన దిగుబడులు లభిస్తాయన్నారు. భూములను సారవంతంగా మార్చుకునేందుకు రుతుపవనాలకు ముందుగా నవధాన్యాల పంటలను నాటడం వలన భూమిలో సారవంతమైన పొర రక్షించబడుతుందన్నారు. ముందుస్తు సేద్యంలో భాగంగా ఘనజీవామృతం వినియోగించడం వలన భూమికి మేలు చేసే సూక్ష్మ జీవులకు ఆహారం లభించి అవి ఇబ్బడిముబ్బడిగా వృద్ధి చెందుతాయన్నారు. సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందడం ద్వారా పోషకాలను మొక్కల వేర్లకు అందుబాటులో తీసుకువస్తాయన్నారు. తృణధాన్యాలు, అపరాలు, నూనె గింజలు, వెదచల్లి పంటలను చేపట్టి సూక్ష్మ జీవుల అభివృద్ధి చేసుకునేలా రైతులలో అవగాహన కల్పించాలన్నారు.

సేద్య సన్నద్ధ పంటలైన జొన్నలు, రాగులు, కొర్రలు, సజ్జలు, పెసలు, శనగలు, మినువులు, నువ్వులు, ఆవాలు, జీలుగ, కట్టె జనుము, పిల్లిపెసర, బెండ, గోరుచిక్కుడు తదితర పంటలను చేపట్టడం వలన నేల కోతను అరికట్టుకోవడం జీవ వైవిధ్యం పెరగడం, సూక్ష్మ జీవుల అభివృద్ధి, వర్షపు నీరు భూములలో ఇంకడం, భూతాపం తగ్గడంతో పాటు పశుగ్రాసానికి ఎంతో దోహదపడతాయని రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. కరపత్రాల విడుదలలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగమణెమ్మ, ఏపిసిఎస్ఎఫ్ డిపియం విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వెలగా లక్ష్మణరావు స్ఫూర్తితో ప్రజల్లోకి వెళ్లాలి

వర్ధంతి సభల్లో నేతలు

కంకిపాడు, పెనమలూరు

వెలగా లక్ష్మణరావు స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని, అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం కష్ణా జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు వెలగా లక్ష్మణరావు 16వ వర్ధంతి కార్యక్రమం కంకిపాడులోని మండేపూడి నాగభూషణ రెడ్డి భవనంలో జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ సభ్యులు ఈడా కోటేశ్వరరావు పూలమాల వేశారు. అనంతరం కంకిపాడు శాఖ కార్యదర్శి వి.శివశంకర్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో రంగారావు మాట్లాడుతూ మైలవరం, కంకిపాడు నియోజకవర్గాల ప్రాంతాల్లో లక్ష్మణరావు యువకులను, మహిళలను సమీకరించి కష్ణారావుపాలెం, చీమలపాడు భూ పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. చెవుటూరు మేజర్ కాల్వ తవ్వకం, కోలవెన్ను, బొడ్డపాడు, మద్దూరు భూ పోరాటాల్లో కీలకమైన పాత్ర పోషించారన్నారు. పేదలకు భూములు పంపిణీ చేసేందుకు ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలలో ముందు పీఠిన నిలిచారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మంచాల చంటిబాబు, వి.జాన్ మోజెస్, పి.దుర్గారావు, నాయకులు సిహెచ్.వి.రెడ్డయ్య, పీత నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

తాడిగడపలో

సిపిఎం వైఎస్ఆర్ తాడిగడప పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెలగా లక్ష్మణరావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మణరావు చిత్రపటానికి సీనియర్ నాయకులు పల్లం పాపారావు, వాటపల్లి శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన ఆశయాల కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు షేక్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనలో 10 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం విఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరించారు. సమస్యల వివరాలను అడిగి తెలుసుకొని వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్పందనలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 2 అర్జీలు, పట్టణ ప్రణాళిక విభాగం 4, పబ్లిక్ హెల్త్ విభాగం 1, రెవిన్యూ 1, ఎస్టేట్ 1, స్పోర్ట్స్ 1, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) 1 అర్జీ వచ్చాయి. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) శకుంతల, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, సెక్రటరీ కె.వసంత లక్ష్మి, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, ఎస్టేట్ ఆఫీసర్ కె.అంబేద్కర్, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన స్పందనల్లో జోనల్ కమిషనర్లు నాలుగు అర్జీలను స్వీకరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్

అభివృద్ధి పనులను పరిశీలించిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక, రామలింగేశ్వర నగర్, రాణిగారి తోట ప్రాంతాలలో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆధునీకరణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర రావు, డిప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, వి.చంద్ర శేఖర్, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) నరసింహ మూర్తి, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Notice(U/Or.R.21,Rule 95 of CPC)
IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE :NANDIGAMA
E.P.No.5/2020,In O.S.No.46/2014

Between :
Sangam Rama Mohan Reddy ...DHR.
And
Sangam Chandra Kathamma
& 6 others ...JDRS.
To
6. Aluri Sujatha,W/o.Nageswara Rao, Hindu, aged about 35 years, House wife, Door No.2-87/1, Mandadam Village, Tulluru Mandal, Guntur District.
7. Aluri Charan Sai Vikas, S/o.Nageswara Rao, Hindu, aged about 13 years, Student, Door No.2-87/1, Mandadam Village, Tulluru Mandal, Guntur District.

(వ్యాజములో డిక్రీ అసైన్ చేయుటవలన తనకు ట్రాన్సుఫరు చేయబడినదని చెప్పుటు) దానిని అమలు నెరవేర్చడమునకు అనగా పై నంబరులో షెడ్యూలు దాఖలా ఆస్థులు స్వాధీనము చేయమని కోరుచూ, యీ కోర్టుకు మనవి చేసుకొని ఉండేటందున డిక్రీని అమలు నెరవేర్చడమునకు యొందు నిమిత్తము వుత్తర్వులు యివ్వ కూడదో మీకు తెలియజేయుటకు ది.20.4.2023వ తేదీన ఉదయం గం.10.30.ని.లకు పై కోర్టు ఎదుట హాజరు కావాల్సినదిగా తెలియ జేయటమైనది.

T.V.V.S.SARMA,
ADVOCATE, NANDIGAMA.

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి, గుడివాడ
ఓ.యస్.నెం. 35/2022

బిట్వీన్ :
మెరుగుమాల లాల్‌బహదూర్ శాస్త్రి, తండ్రి లేటు వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 60 సం॥లు, గుడివాడ, కృష్ణాజిల్లా. .... వాది
అండ్
1. మెరుగుమాల లక్ష్మణరావు, తండ్రి లేటు వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 54 సం॥లు, రామాపురం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.
2. వీర్ల శ్రీ రంగనాయకమ్మ, భర్త విశ్వేశ్వరరావు, హిందూ, వయస్సు 65 సం॥లు, కేరాఫ్ జోగి రమేష్, డోర్ నెం. 11/12, రింగ్ రోడ్, ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా.
3. మున్సె భ్రమరాంభ, భర్త ప్రసాదు, హిందూ, వయస్సు 46 సం॥లు, చాటపర్రు, ఏలూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా. ... ప్రతివాదులు

పై నెంబరు దావాలోని వాది ప్రతివాదులపై పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలోని 2వ ప్రతివాది అయిన వీర్ల శ్రీ రంగనాయకమ్మ గారికి దావా సమన్లు నిమిత్తం ది. 26-4-2023వ తేదీకి వాయిదా వేయబడినది. సదరు విషయమై రెండవ (2వ) ప్రతివాదికి ఏమైనా అభ్యంతరములు వున్న యెడల వాయిదాతేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు తెలుపు కొనవలసినది. లేనియెడల తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 26-4-2023

కొమ్ము శ్రీనివాసరావు,
న్యాయవాది, గుడివాడ.
సెల్ : 8121435226

సంక్షేమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ. కిషోర్, కే ఆర్ ఆర్ సి. ఎస్ డి సి నారాయణరెడ్డిలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నవరత్నాలు "తదితర పలు పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఇందులో ఏమాత్రం రాజీపడరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో బిబిఎల్ నుండి స్లాబ్ వరకు అన్ని దశల్లో ఎప్పటికప్పుడు పురోగతి సాధించి నిర్ణీత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఎవరు కూడా ముందస్తు అనుమతి లేనిదే సెలవులో వెళ్ళరాదని ముఖ్యంగా వాట్సాప్‌ల ద్వారా సందేశాలు పంపి సెలవుల్లో వెళ్లడం సరికాదని స్పష్టం చేశారు. ప్రతిరోజు తాను జిల్లా అధికారులతో ఉదయం 9:30 ముఖ్యమైన ప్రభుత్వ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వెనుకబడిన ప్రభుత్వ శాఖల్లో పురోగతి సాధించేందు కోసం సూచనలు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ జ్యోతి బసు, డి ఆర్ డి ఏ, డ్వామా పిడి లు పిఎస్ఆర్ ప్రసాద్, జి.వి.సూర్యనారాయణడిపిఓ నాగేశ్వరరావు నాయక్, సిపిఓ శ్రీలత, డి.ఎస్.ఓ పార్వతి, ముడా విసి రాజ్యలక్ష్మి, డాక్టర్ గీతాబాయి, డిఇఓ తాహెర. సుల్తానా, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కె.సరస్వతి పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. సోమవారం అవనిగడ్డ ఏడవ వార్డులోని మస్జిద్ వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలు ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ్ సహ జీబ్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి రంజాన్ మాసం ప్రత్యేకతను వివరించారు. అనంతరం షాది ఖాన్ వద్ద జరిగిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు అబ్దుల్ రెహమాన్ గౌస్ అబ్దుల్ అజీజ్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష తదితరులు తోపాటు డీఎస్పీ మహబూబ్ బాషా, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు సింహాద్రి వికాస్, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : పుంగనూరు సబ్ ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు చెయ్యాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నవభారత నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భముగా ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగించిన పోలీసు సబ్ ఇన్స్పెక్టరును వెంటనే అరెస్ట్ చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడవలిసిన పోలీసులు అంబేద్కర్ బ్యానర్స్ తొలగించడం, అడిగిన దళిత యువజన నాయకులపై పోలీసులు అధికార దర్పం చూపించటం అమానుషం అన్నారు. ఈ సంఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు ఇటువంటి సంఘటనలు మరలా పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బెరాకా మినిస్ట్రీస్ చేయూత అభినందనీయం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : పేదవారిని ఆర్థికంగా ఆదుకునేందుకు బెరాకా మినిస్ట్రీస్ అందిస్తున్న చేయూత అభినందనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు చేతుల మీద బెరాకా మినిస్ట్రీస్ వారు అందించిన రూ: 68 వేలు చెక్కులను వివిధ కారణాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి చెక్కులను పంపిణీ చేశారు. నగరానికి చెందిన జె యోగ బీశ్రీ కి విద్య కోసం రూ 18 వేలు, విజయలక్ష్మి ఆరోగ్యం కోసం రూ 18 వేలు, ఏజే అఖిల్ బాబు క్రీడల బీకోసం 23 వేలు, పి ఈశ్వరరావు ఆరోగ్యం కొరకు రూ 27000 వేలు బేరాకో మినిస్ట్రీస్ ద్వారా అందించారు . ఈ కార్యక్రమంలో నాగిశెట్టి డానియల్, ఎస్ ప్రసాద్, ఆకూరి ప్రభు చందమామ బాబు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

అవనిగడ్డలో...

గుడివాడలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ : అగ్నిమాపక శాఖ వారోత్సవాలను పురస్కరించుకొని అవనిగడ్డ లోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవనిగడ్డ ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు నేతత్వంలో ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన భద్రతలు జాగ్రత్తలపై సూచనలతో పాటు వాటిని నివారించే విధానాలు కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ గా చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల ప్రతి ఒక్కరూ తెలిసి ఉండాలని సహాయ జిల్లా అగ్ని మాపక అధికారి జె.ఆంజనేయులు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక విద్యావికాస్ పాఠశాలలో అగ్ని ప్రమదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యకమం నిర్వహించారు. ప్రమాదం చోటు చేసుకున్నప్పుడు ఎటువంటి చర్యలు చేపట్టాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్దులకు, అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల కేంద్రమైన మోపిదేవిలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభమయ్యాయి. ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ హరిబాబు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎంపీపీ రావి దుర్గా వాణి, సర్పంచ్ నందిగం మేరీరాణి లు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. పంచాయితీ పరిధిలోని 600 మంది కూలీలకు 2023 – 24వ ఆర్థిక సంవత్సరానికి 42 వేల పని దినాలకు గాను రూ. ఒక కోటి 14 లక్షల ఇరవై నాలుగు వేలు రూపాయల అంచనాలు రూపొందించినట్లు హరిబాబు తెలిపారు. 2022 – 23 వ సంవత్సరంలో 23 వేల పని దినాలు కూలీలకు కల్పించినట్లు వెల్లడించారు. గతంలో రూ. 257 రూపాయలు కాగా ఇప్పుడు ఒక్కొక్క కూలికి ఒక రోజు పని దినానికి 272 రూపాయలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. జాబ్ కార్డ్ కలిగిన వారు పనికొరకు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా హరిబాబు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎస్ మజ్ను, ఎంపీటీసీ సభ్యులు కారుమూరి శివ నాగరాజు, కొమ్ము పవన్ కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకట సురేష్ బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** జాతీయ ఉపాధి హామీ పరులు గ్రామంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సప్పిడి సమీరా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో తహసీల్దార్ కార్యాలయం ఎదురు భోది పనులను ప్రారంభించారు. అనంతరం సమీరా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఖచ్చితమైన కొలతలతో నిబంధన త గా పనులు చేయాలని అన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్ సాగుకు నీరు సక్రమంగా అందించేలా కాలువలు తవ్వి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొనుగుబాటి రజిని, మండల సచివాలయ కన్వీనర్ జాజుల చిన్నారి, ఎఫ్ఏ పనుగుమాటి బాబురావు పాల్గొన్నారు

మోపిదేవిలో..

పెదపారుపూడిలో...

ఉర్దూ పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఉర్దూ పాఠశాల అభివద్ధికి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుందని ఉర్దూ పాఠశాల ఇన్స్పెక్టర్ ఎండి సదా తుల్లా అన్నారు. సోమవారం పడిమిడుక్కల మండలంలోని కపిలేశ్వరపురం ఉర్దూ పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి నాడు నేడు పనులను వేగవంతం చేయాలన్నారు. అలాగే విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించారు. అలాగే ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా వండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుస్తు ఆలీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడవకొల్లులో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలో అవినీతి, అసమర్ధపాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మె ల్యే బోడెప్రసాద్ అన్నారు. పార్టీ చేపట్టిన ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం కడవకొల్లులో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సౌకర్యాల కల్పనకు పంచాయతీల్లో నిధుల్లేక సర్పంచ్లు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే నుంచి ముఖ్య మంత్రి వరకు అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు విజయ్, సోమేశ్వరరావు, కుప్పాల అంజిబాబు, యుగబాబు, సుందరరావు, ప్రభాకర్రావు, ప్రగతి, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, కోడె హరీశ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- ఘంటసాల : కోటి రూపాయల ఖర్చు చేసి నాబార్డు నిధులతో నిర్మించే చిట్టూరు ఘంటసాల వయా జోడుగూడెం వెళ్లే ఆర్ అండ్ బి సీసీ రోడ్డు, ఐదు కల్వర్టులు, కట్ట మీద బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సోమవారం ఉదయం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఏపీఎం చైర్మన్ వేమూరి వెంకట్రావు, నచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రూలు, పీఏసీఎస్ చైర్ పర్సన్లు పరుచూరి రామకష్ణ వేమూరి రత్నశేఖర్, తాతినేని వెంకట కష్ణారావు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితురాలికి సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలో అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన ఘటనలో బాధితురాలు నిరుపేద వద్దురాలు శనగల నాగేశ్వరమ్మకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సహాయం అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కష్ణాజిల్లా శాఖ సహాయాన్ని మోపిదేవి శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కొల్లిపర నవీన్ కుమార్ చేతులమీదుగా అందచేశారు. బాధితురాలికి రెడ్ క్రాస్ టార్పాలిన్, వంటపాత్రలు, హైజానిక్ కిట్టు, మోపిదేవి శాఖ తరపున బియ్యం, కూరగాయలు, నిత్యవసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల రెడ్ క్రాస్ చైర్మన్ వై సుబ్బారావు, వైస్ చైర్మన్ ఆర్ సుబ్రహ్మణ్యం, ట్రెజరీ సీతారామయ్య రెడ్ క్రాస్ సభ్యులు రమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థి దశ నుండే సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను వినియోగించుకునేందుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్ ప్రధాన అంశంగా ఇంటర్నషిప్ తీసుకున్న మేరిస్ స్టెల్లా కళాశాల విద్యార్థులు సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావును కలిసి కలెక్టరేట్ ఆవరణ, బాలిక వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రంలో చేపట్టే సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశంతో రైతులు కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటల పెంపకంలో అవసరాలకు మించి ఎరువులు పురుగుమందులతో పాటు మార్కెట్‌లో నిల్వ ఉండేందుకు రసాయనాలను వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితులలో సేంద్రియ ఉత్పత్తులను వినియోగించేలా ప్రజలను చైతన్యవంతులుగా చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వారి కనీస కుటుంబ అవసరాలకు సరిపడ కూరగాయలు, ఆకుకూరలను స్వయంగా పండించి వినియోగించుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనేక మంది నివాస గృహాల టెర్రస్‌లపైన ఖాళీ ప్రదేశాలలో సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు, ఆకుకూరలు పండ్లు పండిస్తూ ఆరోగ్యవంతమైన ఆనందమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. వర్మికంపోస్టు, పోస్టు హర్వేస్ట్ టెక్నాలజిని, ట్రైకోడెర్మో వంటి హాని తలపెట్టని ఫంగస్‌లను సేంద్రీయ పద్ధతులపై ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతులో పండించిన ఆకుకూరలను అంగన్‌వాడీ కేంద్రాలలో వినియోగించాలని శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించామని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. స్టెల్లా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ తమ కళాశాల ద్వారా ఇంటర్నషిప్ గా సేంద్రియ వ్యవసాయం, కిచెన్ గార్డెన్ నిర్వహణను ప్రధాన అంశంగా ఎంచుకున్నామన్నారు. మార్పు ట్రస్ట్, ఏపిసిఎన్‌ఎఫ్ అధికారుల సహకారంతో కలెక్టరేట్ ఆవరణ, వసతి గృహం, అంగన్‌వాడి కేంద్రంలో రెండు నెలల పాటు సేంద్రియ విధానంలో ఆకుకూరల పెంపకం కిచెన్ గార్డెన్‌ల నిర్వహించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఏపిసిఎన్‌ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విజయకుమారి, ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ సాయిగీత, మేరిస్ స్టెల్లా కళాశాల విద్యార్థులు కె.సాహిత్య, జి.సిందు, పి.ఐశ్వర్య పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక సిబ్బంది డెమో ప్రదర్శన చేశారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక శ్రీ అక్షర స్కూల్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. గ్యాస్ లీకై అగ్నికీలలు ఎగిసిపడుతున్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు డెమో ప్రదర్శన చేసి మంటలు వ్యాపించకుండా ఎలా చూడాలో వివరించారు. అలాగే ఎత్తైన బహుళ అంతస్తుల భవనం లో ప్రమాద వశాత్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాని, ఇతరత్రా కాని అగ్నిప్రమాదం సంభవిస్తే తక్షణమే దగ్గరలో ఉన్న అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని ఫైర్ అధికారి కష్ణ మూర్తి, పవన కుమార్ వివరించారు. ఎత్తైన బహుళ అంతస్తుల్లో మంటలను అదుపు చేసే విధానాన్ని డెమో ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బి.శ్రీను, యం. అశోక్, ఎస్ కె తాజుద్దీన్, బి సంజయ్ వర్మ, జి వి నర్సయ్య, ఈ కష్ణరెడ్డి. షేక్ సుబానీ ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దొండపాటి సుధాకర్‌కు నంది అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-చందర్లపాడు: వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వీఆర్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో అన్నిరంగాలలో నిష్ణాతులైన వారిని గుర్తించి జాతీయస్థాయిలో ఉగాది సందర్భంగా జాతీయ బంగారు నంది అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని

తెలుగు నాటకరంగ దినోత్సవం ఆదివారం రోజున సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం పొక్కునూరు గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు దొండపాటి సుధాకర్‌కు జాతీయ నంది అవార్డును హైదరాబాద్ ఎసిపి తేజావత్ రామదాస్‌నాయక్ చేతులమీదుగా అందజేశారు. తనను వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న దళిత చైతన్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి సజ్జనరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా వాలంటీర్లకు వేతనాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో గల ఏబీఎం ఉన్నత పాఠశాల విద్యా వలంటర్లీ వేతనాలకై పూర్వ విద్యార్థుల నుండి నగదు సేకరించడం జరిగింది. ఇందులో పూర్వ విద్యార్థి గౌడిపేరు జెస్సి రవికుమార్ తన అన్న జరిమియా జ్ఞాపకార్థం 45 వేల రూపాయలు, మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డి 10వేలు, వేముల బాలయ్య 10వేలు, డివి కష్ణారావు 10వేలు, బజ్జూర్ నరసింహారావు 10వేలు, గువ్వల సత్యనారాయణ రెడ్డి 10వేలు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు 5వేలు,వెరసి 90 వేల రూపాయలు పాఠశాల ప్రాంగణంలో సోమవారం వలంటీర్లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కే విజయ్ కుమారి, పూర్వ ఉపాధ్యాయులు సముద్రాల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పల్లగిరిలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-నందిగామ

మండలంలోని పల్లగిరి కొండపై వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు స్వామివారి ప్రత్యేక పూజలలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పట్టణ అధ్యక్షులు వీరంకి వీరస్వామి, ఏచూరి రాము, టిడిపి నాయకులు వేల్పుల బిక్షాలు, భక్తులు, స్థానికులు, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సహకార సంఘాల సిబ్బంది వినతి

ప్రజాశక్తి-తిరువూరు: ధాన్యం కొనుగోలు ప్రక్రియ బాధ్యతల నుండి సహకార సంఘాల సిబ్బందిని మినహాయించాలని సొసైటీ ఉద్యోగులు సోమవారం తిరువూరు తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ముందుగా కెడిసిసి బ్యాంక్ బ్రాంచ్ నుండి కొనుగోలు కేంద్రాల నిర్వాహణా బాధ్యతలలో తమను

మినహాయించాలని నినాదాలు చేసు కుంటూ ప్రదర్శన నిర్వహించి తహశీ ల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఏపి పిఏసిఎస్ ఎంప్లా యిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్ మాట్లా డుతూ రైతు భరోసా కేంద్రాల (ఆర్బి కే)ద్వారా ధాన్యం కొనుగోలు వల్ల ప్రాథ మిక వ్యవసాయ సహకార పరపతి సం ఘాలలోని(పిఏసిఎస్)సంఘ సిబ్బంది పై చాలాచోట్ల భౌతిక దాడులు, మెమో లు, సస్పెన్షన్లకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొనుగోలు ప్రక్రి యలో జరిగే లోపాలకి సంఘ సిబ్బంది ని బాధ్యుల్ని చేయటం ఉద్యో గులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఇదే విషయం పై ఫిబ్రవరి 13వ తేదీన విజయవాడ లో సివిల్ సప్లై కమిషనర్ ని కలిసి విన తిపత్రం ఇచ్చి సహకార సిబ్బంది పడు తున్న ఇబ్బందులను తరుపున విన్న వించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ బాధ్య తల నుండి పిఏసిఎస్ సిబ్బందిని తొల గించమని కోరామని, కాని ఇప్పటి వర కు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. సహకార సంఘాల ఉద్యోగు లు అందరు ఉమ్మడి కష్ణా జిల్లాలోని తహశీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చామ న్నారు. ఈకార్యక్రమంలో సొసైటీల కారుటర్సులు, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపల్లి సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీకి సంబంధించిన సమస్యలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు కొండపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ఎమ్ చంద్రం వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 19న సచివాలయం3 ప్రారంభోత్సవం జరిగిందని అదే రోజు కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన 93 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని, కానీ వారికి స్థలం ఇప్పటివరకు కేటాయించడం జరగలేదని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీకి శానిటేషన్ పర్యవేక్షక అధికారి లేక శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్థంగా అపరిశుభ్రంగా మురుగు నీరు కూడా రోడ్లపై వచ్చే పరిస్థితి ఉందని కొండపల్లి మున్సిపాలిటీకి శానిటేషన్ పర్యవేక్షణ అధికారిని నియమించాలని కోరారు.

'మున్సిపల్ అధికారిపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరమైన వాట్సప్ సందేశాలతో అనుచితమైన వ్యవహారశైలి వ్యాఖ్యలను ఖండిస్తే ఆ మున్సిపల్ అధికారిపై చర్యలు చేపట్టాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో పార్టీ కౌన్సిలర్లు మంగళగిరిలోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్ శైలజకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు చనుమోలు నారాయణ మైల సైదులు కరిమికొండ శ్రీలక్ష్మీ ధరణికోట విజయలక్ష్మీ పులి అరుణకుమారి ముప్పసాని భూలక్ష్మీ టిఎన్‌టియుసి పార్లమెంటు అధ్యక్షులు సుంకర విష్ణు ఉన్నారు.

20 నుండి పాలిటెక్నిక్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా క్లాసులను నిర్వహించడం అభినందనీయమని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి అన్నారు. మాచవరంలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉచిత తరగతులకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారంఆమె ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఉచిత పాలిటెక్నిక్ క్లాసులు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుల పట్ల విద్యార్థులు ఆలోచించి ముందుకు వెళ్లాలన్నారు. ఇంజనీరింగ్ డిప్లమా తదితర కోర్సులు పూర్తిచేసుకున్న తరువాత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు రావడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సమస్యలపై పోరాటమే కాకుండా సమ్మర్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయమని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, కార్యదర్శి సి.హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతే ఎస్‌ఎఫ్‌ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇందులో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి మాచవరంలోని ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహిసుత్న్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పాలిసెట్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఈక్లాసులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వివరాలకు 9010849524, 9394755525 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ సెంట్రల్ సిటీ నాయకులు మన్మధ, రాజ్‌కుమార్, షైనీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.